
ఎంఎస్‌సి మెడికల్ బయోటెక్నాలజీలో స్పాట్ అడ్మిషన్లు

శ్రీకాకుళం అర్బన్ : శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఎంఎస్‌సి మెడికల్ బయోటెక్నాలజీ విభాగంలో మిగులు సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న జీవశాస్త్రం సబ్జెక్టుల్లో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా కళాశాల వేళల్లో అప్లైడ్ సైన్సెస్ విభాగం అధిపతి ఎం.ప్రదీప్, లెక్చరర్లు ఆర్.హరిత, పి.సుధారాణిని సంప్రదించాలని సూచించారు. ఫోన్ ద్వారా కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8555911961, 7702203953, 6301096643 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఎపి పిజిసెట్-2024 రెండో విడత కౌన్సెలింగ్ తర్వాత అన్ని దరఖాస్తులు పరిశీలించి మెరిట్ ఆధారంగా అంబేద్కర్ విశ్వవిద్యాలయం అనుమతితో అడ్మిషన్ లభిస్తుందన్నారు. స్పాట్ అడ్మిషన్ అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని తెలిపారు.

కౌలు రైతుకు దక్కింది కార్డులే

- ప్రయోజనాలన్నీ యజమానులకే...
- రుణాలూ దక్కని వైనం
- రైతుభరోసా, పంటల బీమా తమకే ఇవ్వాలని షరతు
- కార్డులు ఇచ్చి ఏం ప్రయోజనమని కౌలు రైతుల పెదవివిరుపు



జిల్లాలో పంట సాగు హక్కుదారుల పత్రాల (సిసిఆర్‌సి) జారీ ప్రహసనంగా మారింది. కార్డుల అందజేతకే ప్రభుత్వం పరిమితమైనట్లు కనిపిస్తోంది. కౌలు రైతులకు లక్ష్యానికి మించి కార్డులు అందించామని చెప్పకున్నా, వారికి కలిగిన ప్రయోజనం శూన్యంగానే ఉంది. ముఖ్యంగా పంట మదుపుల కోసమే కౌలు రైతులు కార్డుల కోసం ఎదురుచూస్తుంటారు. కౌలు రైతులకు కార్డులు దక్కినా రుణాలు దక్కని పరిస్థితి నెలకొంది. యజమాని తన భూమిలో కొంత భాగాన్ని కౌలుకు ఇచ్చినా, బ్యాంకు రుణాలు మాత్రం అతనే తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల యజమానులు సంతకాలు చేసినా రైతుభరోసా, పంటల బీమా వస్తే తమకే ఇచ్చేయాలని షరతు పెడుతున్నారు. దీంతో తమకు కార్డులు ఇచ్చి ఏం ప్రయోజనమని కౌలు రైతులు పెదవివిరుస్తున్నారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, వజ్రపుకొత్తూరు

జిల్లాలో కౌలు రైతులను గుర్తించి, వారికి సిసిఆర్‌సి కార్డులను జారీ చేసేందుకు గత నెల రెండో తేదీ నుంచి 14 వరకు అవగాహనా సదస్సులు నిర్వహించారు. భూ యజమానులు అంగీకరించిన మీదట జిల్లాలో 9,674 మందికి కార్డులు జారీ చేశారు. ఈ సంవత్సరం లక్ష్యం కంటే అదనంగా కార్డులు జారీ చేసినట్లు అధికారులు చెప్తున్నారు. 2024-25 సంవత్సరంలో 9,450 మందికి కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. గతేడాది 7,816 మందికి ఇచ్చారు. లక్ష్యానికి మించి కార్డులు అందించినట్లు చెప్పుకుంటున్నా, జిల్లాలో కౌలు రైతుల సంఖ్యాపరంగా ఇది చాలా స్వల్పంగానే ఉంది. జిల్లాలో అన్నిరకాల పంటలు కలిపి సుమారు 6.62 లక్షల ఎకరాల విస్తీర్ణం మేర సాధారణ సాగుగా ఉంది. ఇందులో 1.50 లక్షల ఎకరాల పైన కౌలు రైతులే సాగు చేస్తున్నారు. జిల్లాలో సుమారు 1.20 లక్షల మంది కౌలు రైతులు ఉంటారని అంచనా. ప్రభుత్వం అందించిన కౌలు కార్డులు చూస్తే పది వేల లోపే ఉన్నాయి.

ముందుకు రాని భూ యజమానులు

గ్రామసభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపుకార్డులు జారీ చేసే ప్రక్రియ 2019 వరకు సాగింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పంట సాగు హక్కుదారుల చట్టం-2019ను తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం కౌలు రైతు గుర్తింపు కార్డు పొందాలంటే భూ యజమాని రాతపూర్వక అగ్రిమెంట్ తీసుకోవాలి. ఎక్కువ శాతం మంది భూ యజమానులు ససేమిరా అంటున్నారు. ఒకట్రెండు ఎకరాల భూమి ఉన్న వారు స్థానిక రైతులకు కౌలుకు ఇచ్చి చాలామంది వలస వెళ్లిపోతున్నారు. ఆధార్‌కార్డు, పాసు పుస్తకం కాపీలు ఇవ్వడానికి, రాతపూర్వక సమ్మతి తెలపడానికి వారు రావడానికి ఇష్టపడడం లేదు. భూ యజమానులు అంగీకరించకపోవడంతో వారి కోరిన కౌలు చెల్లించేలా ప్రయివేట్‌గా ఒప్పందాలు కుదుర్చుకుంటున్న పరిస్థితి నెలకొంది. దీంతో భూములకు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నా పత్రాలకు మాత్రం నోచుకోవడం లేదు. ప్రభుత్వమే హామీగా ఉండి పత్రాలు అందించేలా చూడాలని కౌలు రైతులు కోరుతున్నారు.

రుణాలకు సహకరించాలని చెప్పాం



కౌలు గుర్తింపుకార్డుల కోసం ఈ ఏడాది ఆగస్టులో సభలు నిర్వహించి యజమానులను ఒప్పించాం. ఈ ఏడాది లక్ష్యానికి మించి కార్డులు జారీ చేశాం. బ్యాంకుల్లో మొత్తం భూమి మీద యజమానులే రుణం తీసుకోకుండా కొంతమేర కౌలు రైతులకు సహకరించాలని చెప్పాం.

- కె.శ్రీధర్,
వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు

రైతుభరోసా వస్తే ఇచ్చేయాలంటున్నారు



నేను రెండెకరాల భూమిని కౌలుకు తీసుకున్నాను. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా రాలేదు. మా గ్రామంలో కొంతమందికి కౌలు కార్డులు ఇచ్చేందుకు సంతకం చేశారు. రైతుభరోసా, పంటల బీమా వస్తే మాత్రం తమకే ఇచ్చేయాలని ఒప్పందాలు చేసుకున్నారు.

- తమ్మినేని మోహనరావు, నగరంపల్లి, వజ్రపుకొత్తూరు



శ్రీకాకుళం అర్బన్ : రాస్తారోకో నిర్వహిస్తున్న కార్మిక, రైతు, ప్రజాసంఘాల నాయకులు

స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం కుట్ర

- కావాలనే ఉత్పత్తి సామర్థ్యం తగ్గింపు
- కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి
- అఖిలపక్ష కార్మిక, రైతు, ప్రజాసంఘాల డిమాండ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కావాలనే తగ్గించి దివాళా తీయించి ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని అఖిలపక్ష కార్మిక, రైతు, ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. కేంద్రం పన్నుతున్న కుట్రలను అంతా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నగరంలోని ఏడురోడ్ల కూడలి వద్ద అఖిలపక్ష కార్మిక, రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన మంగళవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిస్థితి మరింత ఆందోళన కరంగా మారిందన్నారు. ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించడానికి గతంలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్ మూసివేయగా, తాజాగా రెండోదీ మూసేశారని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ సందర్శించి 45 రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేస్తామని చెప్పి నేటికీ మోడీని ఒప్పించలేకపోయారన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు నగర్నార్ (ఛత్తీస్‌ఘడ్) ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేయబోమని అమిత్ షా ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ చేయబోమని మోడీ ప్రకటించారని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై వివక్ష ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించడానికి టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని, ఆ హామీని అమలు చేయాలన్నారు. టిడిపి అండతోనే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కొనసాగుతోందని, అలాంటప్పుడు ఈ పరిశ్రమను టిడిపి ఎందుకు కాపాడలేకపోతుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రరావు, కె.మోహనరావు, వ్య.కాస జిల్లా కార్యదర్శి జి.సింహాచలం, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి.రమణ ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పలాస : కాశీబుగ్గ బస్టాండ్ వద్ద కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యాన రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.గణపతి, పలు సంఘాల నాయకులు సిహెచ్.వేణుగోపాల్, టి.అజయ్ కుమార్, డి.శ్రీనివాస్, ఎం.రామారావు, టి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



పలాస : రాస్తారోకో నిర్వహిస్తున్న పలు సంఘాల నాయకులు



వంశధారకు వరద

- గొట్టాబ్యారేజీ వద్ద 30వేల క్యూసెక్కుల నీరు
- ఆ తర్వాత క్రమేణా తగ్గుముఖం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఒడిశాలో కురిసిన వర్షాలకు వంశధార నదిలోకి భారీగా వరద నీరు చేరింది. హిరమండలం మండలంలోని గొట్టాబ్యారేజీ వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు గరిష్టంగా 30,500 క్యూసెక్కుల నీరు వచ్చింది. దీంతో అధికారులు గేట్లు ఎత్తి 26,855 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు. ఆ తర్వాత నుంచి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం 25 వేల క్యూసెక్కులకు తగ్గింది. వర్షాలు లేకపోవడంతో అన్ని నదుల్లోనూ వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. నాగావళి నదిలో వరద ప్రవాహం క్రమేణా తగ్గుతోంది. ప్రస్తుతం 13వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. మహేంద్రతనయలో ఇన్‌ఫ్లో 7 వేల క్యూసెక్కులుగా నమోదైంది. బుధవారం నాటికి తగ్గుముఖం పట్టవచ్చని అధికారులు చెప్తున్నారు.

వర్ష నష్టాలపై నివేదికలు అందజేయాలి

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వర్షాల వల్ల వాటిల్లిన నష్టం వాటిల్లిన వివరాలను 11వ తేదీ నాటికి అందజేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్ (డిపిఒ, ఆర్‌డబ్ల్యుఎస్), డ్వామా, హౌసింగ్, వైద్యారోగ్య తదితర శాఖలపై జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు వచ్చే ప్రతిసారీ కంట్రోల్‌రూమ్ ఫోన్ మార్చకుండా శాశ్వతంగా ఒక ఫోన్ నంబరు కేటాయించాలని ఆదేశించారు. ఇచ్ఛాపురం, సోంపేట, పోలాకి, జలుమూరు, ఆమదాలవలస, పొందూరు మండలాల్లో పంట పొలాల్లో నీరు నిల్వ ఉందని, వర్షం లేకుంటే తగ్గుతుందని వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్ కలెక్టర్‌కు వివరించారు. ఎక్కడైనా పునరావాస కేంద్రాలు, పాఠశాలలకు సంబంధించి నష్టాలు సంభవిస్తే తక్షణమే మరమ్మతులు చేయాలని, నిధులకు కొరత లేదన్నారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో పారిశుధ్యంపై ఎంపిడిఒలు దృష్టిసారించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులు ఆపకుండా కొనసాగించాలని ఎంపిడిఒలను ఆదేశించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. శ్రీకాకుళం నగరంలో ఇళ్ల నిర్మాణ పురోగతి తక్కువగా ఉందని, ప్రత్యేకాధికారితో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై సమీక్షించి అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఒ బి.మీనాక్షిని ఆదేశించారు. ఎక్కడైనా డెంగీ కేసులు వస్తే తక్షణమే అక్కడ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు ఎక్కడా నిల్వ ఉండరాదని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని స్పష్టం చేశారు. పలు శాఖలకు సంబంధించిన లక్ష్యాలు, ప్రగతిపై సిపిఒ లక్ష్మీప్రసన్న వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.అప్పారావు, వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్, డ్వామా పీడీ చిట్టిరాజు, జిల్లా మలేరియా నివారణ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

రాష్ట్ర పండుగగా కొత్తమ్మతల్లి జాతర

ఉత్సవాలకు రూ.కోటి మంజూరు

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

కొత్తమ్మతల్లి జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కొత్తమ్మతల్లి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వానికి నివేదించారు. ఈమేరకు దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేస్తూ జాతర నిర్వహణ కోసం రూ.కోటి మంజూరు చేసింది. ఈ నిధులను అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం నుంచి సమకూర్చనున్నట్లు పేర్కొంది. ఈ ఉత్సవాలు రెవెన్యూ, పోలీస్ తదితర శాఖలు సమన్వయంతో నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొత్తమ్మతల్లి ఉత్సవాలు అక్టోబరు 1 నుంచి మూడో తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్ నుంచి యాత్రికులు వస్తారు. కొత్తమ్మతల్లి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తింపునకు కృషి చేసిన మంత్రి అచ్చెన్నాయుడుకు స్థానిక దేవాదాయశాఖ అధికారులతో పాటు టిడిపి నాయకులు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, మాజీ ఎంపిపిలు టి.రామకృష్ణ, వి.విజయలక్ష్మి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.





సమావేశంలో మాట్లాడుతున్న భరత్ నాయక్

త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి - పలాస

మండలంలోని రామకృష్ణాపురం రెవెన్యూ పరిధిలో మంజూరు చేసిన గృహాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒ భరత్ నాయక్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మున్సిపల్ హౌసింగ్ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రామకృష్ణాపురం లేఅవుట్‌లో ఎన్ని గృహాలు పూర్తయ్యాయి?, ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉంది, ఎంతమంది లబ్ధిదారులు సొంత ఇళ్లకు వెళ్లారన్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణం చేపట్టిన గృహాలకు బిల్లులు చెల్లించాలన్నారు. బిల్లుల కోసం లబ్ధిదారులకు ఇబ్బందులు పెట్టవద్దన్నారు. సమావేశంలో తహశీల్దార్ బి.సత్యం, మున్సిపల్ డిఇ కనకరాజు, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బిఐ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టరేట్‌లో క్విజ్ పోటీల పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈనెల 17వ తేదీ లోగా https://www.rbi90quiz.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్‌కు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఇద్దరు విద్యార్థులు ఒక బృందంగా ఏర్పడి క్విజ్ పోటీల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని మానసిక ఆరోగ్య వైద్యులు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ట్రిపుల్ ఐటిలో స్టూడెంట్ వెల్ఫేర్ ఆధ్వర్యాన ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు ప్రతి విషయాన్నీ జాగ్రత్తగా అవగాహన చేసుకోవాలని మానసిక వైద్య నిపుణులు శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ ప్రతి విషయాన్ని జాగ్రత్తగా అవగాహన చేసుకోవాలన్నారు. హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న పిల్లలు ఏ సమస్య వచ్చినా వెంటనే సంబంధిత వెల్ఫేర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ధైర్యంగా సమస్యను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటారన్నది డాక్టర్ అచ్యుత్ వివరించారు. ట్రిపుల్ ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ మాట్లాడుతూ ఇప్పటికే విద్యార్థుల్లో చైతన్యం కలిగించేలా అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కొత్తగా చేరిన విద్యార్థులు అకడమిక్‌పై శ్రద్ధ పెట్టి బాగా చదువుకోవాలని సూచించారు. పరిపాలనాధికారి ముని రామకృష్ణ మాట్లాడుతూ పిల్లలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలన్నారు. తరగతులు పూర్తయ్యాక ఎన్ఎస్ఎస్, యోగా, వ్యాయామం, సంగీతం, లైబ్రరీ వంటి వాటిపై దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో డీన్ కె.మోహనకృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ జి.రవి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ పి.ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఆత్మహత్యల నివారణపై నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం.మోచల్ అవగాహన కల్పించారు. అనంతరం ఆత్మహత్యలు వద్దు... నిండు జీవితం ముద్దు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.పద్మావతి, ఎపిఒ సునీత, లెక్చరర్ ఎస్.ఎస్.హరిప్రియ పాల్గొన్నారు.



ఎచ్చెర్ల : అవగాహన కల్పిస్తున్న వైద్యులు శ్రీనివాస్

వరద బాధితులకు శిరీష విరాళం



ప్రజాశక్తి - పలాస

విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే గౌతు శిరీష తన ఆగస్టు నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద బాధిత ప్రాంతాల ప్రజలు కోలుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని, తనవంతు సహకారం అందజేయడం బాధ్యతగా భావిస్తున్నానన్నారు. మానవత్వ విలువలతో ప్రతిఒక్కరూ దాతృత్వం చూపించాల్సిన సమయం వచ్చిందని, అందరూ స్పందించాలని కోరారు. బాధితుల సంక్షేమానికి అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రికి సహాయ, సహకారాలు అందించాలన్నారు.


ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలు

ఆశా కార్యకర్తల ఆందోళన

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

సచివాలయం-3 పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తను వేధింపులకు పాల్పడిన ఎఎన్ఎంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఎఎన్ఎం వైఖరి మార్చుకోవాలని నినాదాలు చేశారు. ఈ మేరకు మండలంలోని కె.కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సిఐటియు ఆధ్వర్యాన ఆశా కార్యకర్తలు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం వేధింపుల కారణంగా సోమవారం సాయంత్రం టెక్కలి గ్రామ సచివాలయం-3 పరిధి ఆశా కార్యకర్త నవపల సరస్వతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. అనంతరం పిహెచ్‌సి వైద్యులు ఎస్.గాయత్రికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల జిల్లా అధ్యక్షులు డి.ధనలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


ఎంపికైన జిల్లా జట్టు

టెన్నికాయిట్ జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి- పలాస

పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం జిల్లా టెన్నికాయిట్ సబ్ జూనియర్ బాలబాలికల జట్టు ఎంపికలు నిర్వహించారు. మల్ల భద్రయ్య, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు టి.చిట్టిబాబు, టెన్నికాయిట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు టి.శివటయ్య, స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు బి.శంకరరావు ఆర్.శ్రీనివాసరావు, న్యాయ నిర్ణేతలుగా పి.సునీత, ఎం.దామోదర్, రామయ్య, షాజహాన్ వ్యవహరించారు. బాలుర జట్టు టి.వెంకటేష్, కె.జయంత్ (పలాస), టి.అభిరామ్, డి భార్గవ్ (ఎం.జె.పి.శ్రీకాకుళం పేట), బాలికల జట్టు పి.శ్రావణి, వై.వరలక్ష్మి, ఎస్.దివ్య (పలాస) ఆర్.పవిత్ర (కవిటి అగ్రహారం) ఎంపికైనట్లు జిల్లా టెన్నికాయిట్ సంఘం కార్యదర్శి ఎస్.ఎన్.జోగారావు తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు హాసిని ఎంపిక


కోచ్‌తో హాసిని

టెక్కలి : తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌లో బుధవారం నుంచి ఈ 14 వరకు జరుగనున్న జాతీయ స్థాయి ఖేలో తైక్వాండో ఓపెన్ పోటీలకు టెక్కలి ఎన్‌టిఆర్ క్రీడా వికాస కేంద్రానికి చెందిన విద్యార్థిని ఆర్.హాసిని ఆంధ్రా మహిళా విభాగం నుంచి ఎంపికైందని కోచ్ నర్సిపురం శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల తిరుపతిలో జరిగిన ఖేలో ఇండియా పోటీల్లో హాసిని పాల్గొని రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని సాధించాని తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనున్న హాసిని మహిళా విభాగంలో 59 కిలోల కేటగిరిలో తలపడనున్నందన్నారు. జాతీయస్థాయి పోటీలకు హాసిని ఎంపిక కావడంపై కోచ్‌తో జిల్లా క్రీడా శాఖాధికారి కళ్లెపల్లి శ్రీధర్ అభినందించారు.

రైతులను ఆదుకోవాలి


రణస్థలం : వినతిపత్రం అందజేస్తున్న రమణ

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రైతు భరోసా కింద ఇస్తామన్న రూ.20 వేలు తక్షణమే రైతుల ఖాతాల్లో జమచేయాలని రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని వజ్రపుకొత్తూరు, నగరంపల్లి బెండి, సచివాలయాల వద్ద రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యాన అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు టి.భాస్కరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.ఆనందరావు, జిల్లా రైతు సంఘం సభ్యులు కె.బాలాజీరావు మాట్లాడారు. రూ.2 లక్షల వరకు రైతులు తీసుకున్న అప్పును మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పలాసలో జీడి, కొబ్బరి


పలాస : వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. తిత్లీ తుపానుతో నష్టపోయిన జీడి, కొబ్బరి రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతుతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. వజ్రపుకొత్తూరులో సార జోగారావు, వంక నూకరాజులు, నాగరంపల్లిలో బి.రామకృష్ణ, ఎస్.మల్లేసు, ఎన్.చంద్రయ్య, మోహనరావు, సింహాచలం, బి.సుగుణవతి, టి.లక్ష్మి, సరోజనమ్మ, బెండిలో కె.బాలాజీ, బి.శంకరరావు, ఆర్.సింహాచలం, ది.దివాకర్ పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : ప్రభుత్వం అడ్డుకొండ రెవెన్యూ గ్రూపులో భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారని, వెంటనే సర్వే చేపట్టి గిరిజనులకు అందించాలని సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు డిమాండ్ చేశారు. మండలంలోని మేఘవరం సచివాలయ విఆర్ఒ టి.శ్యామ్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే జక్కరపేటకు మంజూరైన రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక విద్యకు, వైద్యానికి గిరిజనులను ప్రభుత్వాలు దూరం చేస్తున్నాయని అన్నారు. డ్రెయినేజీ, తాగేందుకు శుద్ధ జలాన్ని గిరిజన గ్రామాల్లో ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొంతు అప్పారావు, బగాది వాసుదేవరావు, రవి పాల్గొన్నారు.

పలాస : ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20 వేలు రైతులకు అందించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు, తాగునీరు గిరిజనులకు అందించాలని ఎపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కాశీబుగ్గ సంత మైదానంలోని సచివాలయం అధికారులకు రైతు సంఘాల నాయకులు టి.అజయకుమార్, ఎం.రామారావులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో కరువు మండలాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలన్నారు.


టెక్కలి రూరల్ : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అదాని, అంబాని లాభాల కోసం ప్రజల నెత్తిన భారం మోపడం సరికాదన్నారు. కార్యక్రమంలో టి.సింహాద్రి, టి.గణపతి, డి.శ్రీనివాస్, ఎన్.గణపతి, దాలమ్మ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రణస్థలం : రైతుల పెట్టుబడి సాయం రూ.20 వేలు తక్షణమే చెల్లించాలని ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జె.ఆర్.పురం గ్రామ సచివాలయం కార్యదర్శి ఆదినారాయణకు వినతిపత్రం అందించారు. తోటపల్లి కాలువ పూడికలు తీసి నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యాజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు ఐ.రమణ, సిహెచ్.రామారావు, ఎ.వెంకటనాయుడు పాల్గొన్నారు.


వజ్రపుకొత్తూరు : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మొక్కలు నాటాలి

శ్రీకాకుళం అర్బన్ : ఇంజినీరింగ్ డే సందర్భంగా పంచాయతీరాజ్‌శాఖ ఇంజినీరింగ్ అధికారులు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ డి.వెంకటేశ్వరరావు, డెప్యూటీ సిఇఒ ఆర్.వెంకటరామన్, పంచాయతీరాజ్ ఇఇ కె.జి.జె.నాయుడు, పిఆర్‌జెఎసి సెక్రటరీ జనరల్ కె.సిహెచ్. మహంతి, ట్రెజరర్ బి.కృష్ణారావు, డిఇఇ ఎన్.వెంకటరావు, కె.ఎస్.చలపతి, కె.హేమలత, ఎఇలు కోదండరావు, వి.ఎస్.గుప్త, ఎస్.వి.బి.రావు, డిడిఎ వాసుదేవరావు, శిక్షణా కేంద్రం మేనేజర్ వెంకటరాజు పాల్గొన్నారు.

లావేరు : ఇంజినీరింగ్ దినోత్సవం సందర్భంగా మండల


లావేరు : మొక్కను నాటుతున్న సురేష్


శ్రీకాకుళం అర్బన్ : మొక్కను నాటుతున్న జెడ్‌పి సిఇఒ వెంకటేశ్వరరావు

పరిషత్ కార్యాలయం ఆవరణలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో పిఆర్ ఎఇ లింగాల అప్పన్న, సురేష్ ఎంపిపి ప్రతినిధి ఆర్.బాలకృష్ణ, డిటి డి.వి.ఎస్.ఎన్.మూర్తి, జెడ్‌పిటిసి ఎం.సీతంనాయుడు, ఎంపిడిఒ కె.సురేష్‌కుమార్, ఎంపిటిసి జగ్గురోతు తవిటినాయుడు పాల్గొన్నారు.

పలాస : మొక్కలు నాటడం ద్వారా మానవాళికి ప్రాణవాయువు లభిస్తుందని ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు, పంచాయతీ రాజ్ డిఇఇ రవిబాబు అన్నారు. పంచాయితీ రాజ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఇంజినీరింగ్ డే సందర్భంగా మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంఠరావు, నాగభూషణరావు, ఎఇలు పార్వతి, గోపయ్య పాల్గొన్నారు.

మురుగుతో విద్యార్థుల అవస్థలు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలో పలు పాఠశాల భవనాలు ఇంకా బురదమయంలో ఉన్నారు. హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్నహరిశ్చంద్రపురం ప్రభుత్వ పాఠశాల, కోటబొమ్మాళి బాలికల పాఠశాల, తర్లిపేట పాఠశాలతో పాటు పలు పాఠశాలలు ఇంకా బురదలోనే ఉన్నాయి. దీంతో విద్యార్థులు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. ప్రహరీలు లేకపోవడంతో కొన్ని పాఠశాలల్లో ప్రయివేటు వ్యక్తులు పశువులు కట్టడం, అసంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిన్నహరిశ్చంద్రపురం పాఠశాల లోతట్టు ప్రాంతం కావడం వల్ల వర్షం నీరు బయటకు వెళ్లకపోవడం, పిచ్చి మొక్కలు పెద్ద ఎత్తున పేరుకుపోయి అందులో ఉన్న అంగన్వాడీ కేంద్రం చుట్టూ మురుగు నిల్వ ఉంటుంది.


హరిశ్చంద్రపురం పాఠశాల ఆవరణలో నిల్వ ఉన్న మురుగునీరు



చెక్కును అందజేస్తున్న సర్పంచ్ రామన్న

వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి- నరసన్నపేట

విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. మండలంలోని కిల్లాంలో వరద బాధితుల కోసం సర్పంచ్ ఆర్.బి.రామన్న ఆధ్వర్యాన మంగళవారం సేకరించి విరాళాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు రూ.50 వేలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవతా దృక్పథంతో వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు

బాహుదాకు వరద పోటు

ఇచ్ఛాపురం: మూడు రోజులుగా ఒడిశాలో కురిసిన వర్షాలకు ఇచ్ఛాపురంలో బాహుదా నదికి భారీగా వరద నీరు మంగళవారం చేరింది. దీంతో పాటు మండలంలోని ఇన్నీసుపేట వద్ద ఉన్న పద్మపురంగెడ్డ కూడా ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఇన్నీసుపేట జలదిగ్బంధంలో ఉంది. తులసీగాం, కొఠారి, ఈదుపురం గ్రామాలకు వెళ్లేందుకు రాకపోకలు స్తంభించాయి. ఈ గ్రామాలకు వెళ్లేందుకు ఇచ్ఛాపురం బైపాస్ రోడ్డుపై నుంచి బాహుదా కొత్త వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. అలాగే వందల ఎకరాలు పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. నీరు తగ్గుముఖం పట్టిన వెంటనే నష్టం అంచనా వేస్తామని వ్యవసాయాధికారులు తెలిపారు.


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్

పొగురుతీత పనులు ప్రారంభం

కవిటి: మండలంలోని పుక్కళ్లపాలెం, ఇద్దివానిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే అశోక్ మంగళవారం పొగురు తీత పనులను ప్రారంభించారు. అంతకుముందు పుటియదల, కవిటి రెవెన్యూ డివిజన్ల పరిధిలో ముంపు పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పొగురుతీత ద్వారా మండలంలో అటు మాణిక్యపురం నుంచి ఇటు కపాసుకుద్ది వరకు సుమారు 1200 ఎకరాలకు ముంపు ప్రమాదం తప్పుతుందని అన్నారు. 1589 మంది రైతులకు మేలు చేకూరుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ మురళీమోహన్, ఎంపిడిఒ శ్రీనివాస రెడ్డి, ఇఒపిఆర్‌డి శివాజీ పానిగ్రాహి, ఆర్ఐ రమణమూర్తి, ఇఒ వీరభద్రస్వామి, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఆరంగి రాజు, నాయకులు బెందాళం రమేష్, ఆరింగి మధు, బార్ల చినబాబు, బెందాళం కామరాజు, వజ్జ రంగారావు పాల్గొన్నారు.

వాలంటీర్లను వినియోగించుకోవాలి

టెక్కలి: విజయవాడలో విలయతాండవం చేసిన వరదల నుంచి బాధితులను రక్షిస్తూ... కాపాడే చర్యల్లో ప్రభుత్వ సహాయక చర్యలు అందించడంతో ఆ ప్రాంతంలోని వాలంటీర్లను ప్రభుత్వం వినియోగించుకుంటే మంచిదని నీటి సంఘం మాజీ అధ్యక్షులు సత్తారు వెంకటరమణ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో విధులు నిర్వర్తించిన వాలంటీర్లకు ఏ ప్రాంతంలో ఎక్కడ ఎమిటి ఉందో పూర్తి ఆవగాహన ఉంటుందన్నారు. ఇటువంటి ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో వారి సేవలు అవసరమన్నారు. అధికారులు అందిస్తున్న సహాయ చర్యలకు సులభతరం అవుతుందన్నారు.

నదీపరివాహక ప్రాంతాలు అప్రమత్తం


నీటిమట్టాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండలంలోని వంశధార నదీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ పి.వి.వి.మురళీమోహన్ కుమార్, తహశీల్దార్ ఎల్.మధుసూదన్‌స సూచించారు. వంశధార నది పరివాహక ప్రాంత గ్రామాలైన పాతపాడు, తెలికిపెంట, యరగాం మాలపేట గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. గ్రామాల్లో దండోరా వేయించి మైకుల ద్వారా ప్రచారం చేపట్టారు. ఒరిశా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో గొట్టాబ్యారేజ్ వద్ద నీటి ప్రవాహం అధికం కావడంతో 30 వేల క్యూసెక్కుల నీటిని నదిలో విడిచిపెట్టారని తెలిపారు. అందుకు వంశధార నది పరివాహ ప్రాంత గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి అధికారులందరూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అవసరమైన చర్యలు చేపట్టడానికి ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.

చిన్నారుల పెద్ద మనసు

ప్రజాశక్తి- కవిటి

కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాల విద్యార్థులు తమ పెద్ద మనసు చాటుకున్నారు. బుడమేరు వాగు నీటి ప్రవాహంతో అతలాకుతలమైన ప్రజానీకాన్ని ఆదుకునేందుకు మంగళవారం విరాళాలు సేకరించారు. అందులో భాగంగా కవిటి, గొండ్యాలపుట్టుగ, ప్రగడపుట్టుగ తదితర గ్రామాల్లో కలియతిరిగారు. సేకరించిన మొత్తాన్ని తమ కళాశాల యాజమాన్యం ద్వారా బాధితులకు అందిస్తామని చిన్నారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిందుమాధవి, ఎఒ రాణి, సిబ్బంది సంతోష్, సరస్వతి, శ్రీదేవి, అమూల్య, శ్రావ్య, శ్రావణి, భానుమతి, రాము పాల్గొన్నారు.


కవిటి : విరాళాలను సేకరిస్తున్న చిన్నారులు

పొందూరు: వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు చిన్నారులు మేము సైతం అంటూ ముందుకు వచ్చారు. పొందూరు భ్యాష్యం పాఠశాల విద్యార్థులు తమ గ్రామాల్లో వసూలు చేసిన మొత్తాలను మంగళవారం ప్రిన్సిపాల్ టి.సుబ్రహ్మణ్యంకు అందజేశారు. పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని పి.లోక్షిత రూ.10,010లు, 8వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ రూ.6,320లు, 4వ తరగతి విద్యార్థి కోమలి రూ.6 వేలును ప్రిన్సిపాల్‌కు అందజేశారు. విరాళాలను సేకరించిన చిన్నారులను ప్రిన్సిపాల్‌తో పాటు, సిబ్బంది అభినందించారు.

అలాగే తండ్యాం పంచాయతీ గూనానపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుగుబెల్లి మధుబాబు ఆధ్వర్యాన వరద బాధితుల సహాయార్థం విద్యార్థులు విరాళాలను సేకరించారు. ఇంటింటికీ వెళ్లి తోచిన సాయాన్ని అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చుక్కల తిరుపతిరావు పాల్గొన్నారు.


పొందూరు : విరాళాల వివరాలను అందజేస్తున్న విద్యార్థులు

మన్మథరావు ఔదార్యం

టెక్కలి : పట్టణంలోని షిరిడిసాయి ప్రయివేట్ ఐటిఐ డైరెక్టర్ సత్తారు మన్మథరావు తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని గోపీనాథపురం వద్ద ఉన్న రైల్వే గేట్‌కి సమీపంలోని రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

దీనిని చూసి స్వచ్ఛందంగా రోడ్డుపై ఉన్న గుంతలను మంగళవారం కప్పించారు. కొన్నేళ్ల నుంచిఈ రోడ్డు పూర్తిగా పాడైపోయింది. ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా రోడ్డు మరింత అధ్వానంగా తయారైంది. ఇదే రోడ్డులో సబ్ కలెక్టర్, గృహ నిర్మాణశాఖ, రోడ్లు, భవనాల అధికారుల వాహనాలు వెళుతుంటాయి. నౌపడ వైపు వెళ్లే వాహనాలు, ప్రయివేట్ కళాశాలలకు వెళ్లే వాహనాలు, విద్యార్థులు తిరుగుతుండే మార్గం కావడంతో నిత్యం వాహనాల రాకపోకల తో రద్దీగా ఉంటుంది. అటు వంటి రోడ్డుపై గుంతలు కప్పేందుకు తన సొంత డబ్బు లతో క్రషర్, చిప్స్ తీసుకొచ్చి గుంతలు కప్పించారు. మన్మథరావు ఔదార్యంపై పలువురు అభినందించారు.


గుంతలను కప్పిస్తున్న మన్మథరావు

వ్యాధులపై అప్రమత్తం

లావేరు: విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, అందుకు అందరూ అప్రమత్తంగా ఉండాలని లావేరు పిహెచ్‌సి వైద్యధికారి జి.మౌనిక అన్నారు. మండలంలోని లావేరు పంచాయతీ జి.జి.వలస, బుడతవలస పంచాయతీల్లో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగలన్నారు. 108 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒఎస్ కె.లక్ష్మీబాయి,


పొందూరు : రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

ఎఎన్ఎం ఎచ్చెర్ల భవాని, హెల్త్ అసిస్టెంట్ యు.శశిభూషణరావు, హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.సుధీర్, బెనర్జీ పాల్గొన్నారు.

పొందూరు: మండలంలో రెండురోజులుగా కురిసిన వర్షాలకు వ్యాధులు ప్రబలకుండా ముందుస్తుగా గ్రామాల్లో వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం తాడివలస పిహెచ్‌సి ఆధ్వర్యాన పొందూరు పట్టణంలోని నాయుడు వీధిలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 76 మందికి వైద్య పరీక్షలను నిర్వహించగా, నలుగురు జ్వరంతో బాధపడుతున్నారని, మరో ముగ్గురిని జిల్లా సర్వజనాస్పత్రికి తరలించామని తెలిపారు. అలాగే మండలంలోని తాడివలస పంచాయతీ గంగ్రేడులో నిర్వహించిన వైద్య శిబిరంలో 62 మందికి వైద్య పరీక్షలను నిర్వహించామని, ఇందులో ఒక్కరే జ్వరంతో బాధపడుతున్నారని, మిగిలిని వారికి మందులను అందజేసినట్లు వైద్యాధికారి కె.నవీన్‌నాగపవన్‌కళ్యాణం పేర్కొన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ సుగుణమ్మ, హెచ్‌ఎస్ రాములు, ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీలకు స్పందన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

వినాయక ఉత్సవాలు సందర్భంగా స్థానిక ఈదుపురం ఆసిపీధిలో బేతాళ యువజన సంఘం ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలకు స్పందన వచ్చింది. క్విజ్‌లో ప్రథమ స్థానం గోకర్ణపురం, ద్వితీయ స్థానం బొరివంక, తృతీయ స్థానం కవిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు గెలుపొందారు. వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి రాజపురం ఎపి మోడల్ స్కూల్‌లో చదువుతున్న పి.విజయలక్ష్మి, బూర్జపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న కె.జగన్ ద్వితీయ బహుమతి, లొద్దపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కె.రజని తృతీయ బహుమతి గెలుపొందారు. డ్రాయింగ్ పోటీలో ఆర్.బెలగాం ఉన్నత పాఠశాలలో చదువుతున్న బసవ లిఖిత ప్రథమ, బి.తనుజలు ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. విజేతలకు సర్పంచ్ నర్తు వరప్రసాదరావు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, వార్డు మెంబర్ ఉప్పాడ నాగమ్మ, నర్తు గంగయ్య మాస్టారు, దుక్క నీలాద్రిరెడ్డి, ఉప్పాడ ఈశ్వరరావు, ఆశి లోహిదాస్ పాల్గొన్నారు.


ట్రోఫీని అందజేస్తున్న సర్పంచ్ వరప్రసాదరావు

ఆమె నేత్రాలు సజీవం


సావిత్రమ్మ (ఫైల్)

శ్రీకాకుళం: నగరంలోని ఎచ్చెర్ల గ్రామం సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఉప్పలపాటి సావిత్రమ్మ మంగళవారం మృతి చెందింది. గతంలో ఆమె నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకుంది. మృతి చెందిన వెంటనే ఆమె కుమార్తెలు వల్లూరి శారద కుమారి, నిర్మల భారతి, కల్పన రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుకి సమాచారం అందజేశారు. దీంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ సుజాత, సహాయకులు ఎస్.ఉమాశంకర్‌లు ఆమె కార్నియాలు సేకరించి విశాఖ పట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ... దాత కుటుంబ సభ్యులను జగన్మోహనరావు, సెక్రటరీ మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గాశ్రీనివాస్‌లు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానంపై అవగాహన, చైతన్యం ప్రజల్లో పెరుగుతుందన్నారు. నేత్రదానం చేయాలనుకునే వారు 7842699321 నంబరుకు సమాచారం అందజేయాలని కోరారు.

ఎంఎంఎస్ మండల అధ్యక్షులుగా శాంతమ్మ

పలాస : మండలంలోని ఎంఎంఎస్ మండల అధ్యక్షులుగా గండుబారికి శాంతమ్మ ఎన్నికయ్యారు. పలాస స్త్రీ నిధి భవనంలో మంగళవారం మహాజన సభ నిర్వహించారు. మండలంలో 29 గ్రామ సంఘాల నుంచి ఒక గ్రామ సంఘం నుంచి ముగ్గురు ఒబిలు చొప్పున పాల్గొన్నారు. వీరిలో 12 మంది ఇసి మెంబర్లు ఎంపిక చేశారు. ఎంఎంఎస్ అధ్యక్షులుగా గండుబారికి శాంతమ్మ (అల్లుకోల), ఉపాధ్యక్షులుగా పార్వతి (లక్ష్మీపురం), కోశాధికారిగా త్రివేణి (మామిడిమెట్టు), సభ్యులుగా అంబిక (రెంటికోట), వరలక్ష్మి (మామిడిపల్లి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


చికిత్స పొందుతున్న అప్పలనాయుడు

భూ వివాదంలో మధ్యవర్తిపై దాడి

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని కుంటిభద్ర కాలనీకి చెందిన జాయి అప్పలనాయుడుపై అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ అగతముడి షణ్ముఖరావు కత్తితో తీవ్రంగా గాయపరిచాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కుంటిభద్రకు చెందిన కీర్తిశేషులు అగతముడి భాస్కరరావుకు ప్రభావతి, కాంతామణి అనే ఇద్దరు భార్యలు. భాస్కరరావు మృతి అనంతరం వీరి మధ్య కొంతకాలంగా భూవివాదం సాగుతుంది. రెండో భార్య నా వంతు భూమి ఇవ్వాలని కొంతకాలంగా డిమాండ్ చేస్తుంది. ఇందులో భాగంగా మంగళవారం గ్రామీనికి సమీపంలో ఉన్న 25 సెంట్లు దొర భూమిని కాంతమ్మ కుమార్తె మంజుల భూమిని ట్రాక్టర్‌తో దున్నిస్తుంది. ట్రాక్టర్ గట్టు మధ్యలో ఇరుక్కుపోవడంతో మధ్యవర్తి అప్పలనాయుడుకు కాంతమ్మ ఫోన్ ద్వారా సమాచారం అందజేసింది. ఆయన తాడు పట్టుకుని పొలం వద్దకు చేరుకున్నాడు. ఇంతలో మొదటి భార్య ప్రభావతి కుమారుడు షణ్ముఖరావు పొలం వద్దకు చేరుకున్నాడు. దీంతో ఇరు కుటుంబాల మధ్య మాటా పెరిగి కొట్లాటకు దారితీసింది. ఇంతలో షణ్ముఖరావు కోపోద్రిక్తుడై కత్తితో కాంతమ్మ, ఆమెకు మార్తెపై దాడికి చేసేందుకు వెళ్లాడు. అక్కడే మధ్యవర్తి అప్పలనాయుడు అపేందుకు వెళ్లాడు. అయినా షణ్ముఖరావు దాడి చేసేందుకు వెళ్లడంతో అది కాస్త అప్పలనాయుడు తలకు తగిలింది. అలాగే షణ్ముఖరావు తల్లి ప్రభావతి తలకూ గాయమైంది. వెంటనే స్థానికులు ఆటోలో కొత్తూరు సామాజిక ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం 108లో జిల్లా సర్వజనాస్పత్రికి రిఫర్ చేశారు. ఇరువురు ఫిర్యాదుపై ఎస్ఐ ఎం.ఎ.అహ్మద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాజేశ్వరి దేవి ఆలయంలో చోరీ

ఎచ్చెర్ల : మండలంలోని కుంచాలకురమయ్యపేట రాజరాజేశ్వరి దేవి ఆలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. నిండుగా వెండి కవచంతో ఉన్న అమ్మవారిని పూర్తిగా వలిచేశారు. మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో సర్పంచ్ నర్సింగరెడ్డి కుటుంబ సభ్యులు ఆలయంలో దీపం వెలిగించడానికి వచ్చేసరికి ఈ విషయాన్ని గర్తించారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయానికి వేసిన తాళం కట్ చేసి బీరువా తెరిచి ఉండడంతో గ్రామంలో పెద్దలకు సమాచారం చేరవేశారు. ఆలయంలో దుర్గాదేవి విగ్రహాలకు అలంకరించిన ఆరు కేజీల వెండి ఆభరణాలతో పాటు శఠగోపం, దుర్గాదేవి మెడలోని తలం పుస్తెల తాడు, 9 శతమానాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని గుర్తించారు. సమాచారం అందుకున్న జె.ఆర్.పురం అవతారం, ఒకటో పట్టణ సర్కిల్ సిఐ పైడపునాయుడుతో పాటు క్లూస్ టీమ్ ఆలయానికి చేరుకుని ఆధారాలను సేకరించారు. సర్పంచ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


అప్పగించిన బంగారు వస్తువులు

పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత

పలాస : రైలులో మరిచిపోయిన బ్యాగును రైల్వే పోలీసులు గుర్తించి మహిళకు అప్పగించిన ఘటన మంగళవారం చోటుచుసుకుంది. పలాస రైల్వే ఎస్ఐ షరీఫ్ కథనం మేరకు.. మందస మండలం భేతాళపురానికి చెందిన కీలు మహాలక్ష్మి హౌరా-చెన్నయ్ రైలులో వచ్చి పలాస రైల్వే స్టేషన్‌లో దిగింది. ఈ క్రమంలో తన బ్యాగును మరిచిపోయింది. అందులో మూడు తులాల బంగారం ఆభరణాలు, పట్టుచీరలు మొత్తం రూ.3 లక్షల విలువైన వస్తువులు ఉన్నాయి. దీంతో ఆ మహిళ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. తక్షణం స్పందించిన పోలీసులు రైలులో బ్యాగును గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అందులో మహిళ చెప్పిన వివరాల మేరకు ఆభరణాలు, నగదు. దుస్తులు ఉండడంతో ఆమెకు అందించారు. రైల్వే ఎస్ఐ షరీష్. ఆర్‌పిఎఫ్ ఎఎస్ఐ శంకర్బస్వాస్, పాణిగ్రాహి, హెచ్సి హరినాథ్, నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి- టెక్కలి


దెబ్బలను చూపిస్తున్న విద్యార్థి

స్థానిక బిసి కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడు కొట్టాడు. అదే ప్రాంతానికి చెందిన ఉదయపురం మోక్షిత్ నాలుగో తరగతి చదువుతున్నాడు. మూడు రోజులు సెలవు అనంతరం మంగళవారం యథావిధిగా మోక్షిత్ పాఠశాలకు వెళ్లాడు. ఈ మూడు రోజుల పాటు హోంవర్క్ ఎందుకు చేయలేదని ఉపాధ్యాయుడు పల్లి వేణుగోపాల్‌రావు కోపగించుకుని కర్రతో తట్లు వచ్చేలా కొట్టారు. సాయంత్రం మోక్షిత్ ఇంటికి వెళ్లి ఒంటిపై ఉన్న దెబ్బలను తల్లిదండ్రులు సుధీర్, సుకన్యలకు చూపించారు. వెంటనే ఎంఆర్‌సికి వెళ్లి ఎంఇఒ దల్లి తులసీరావురెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.


పరిశీలిస్తున్న దుర్గారావు

పలాసకు నగర వనం మంజూరు

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గకు నగర వైనం మంజూరైందని జనసేన నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ వి.దుర్గారావు తెలిపారు. కాశీబుగ్గలోని నగర వనం ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర వనాలు ఏర్పాటుతో ప్రజలు ప్రకృతి అందాలు ఆస్వాదించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అడవులను ఎలా కాపాడుకోవాలి, అవి లేకపోతే భవిష్యత్ తరాలకు ఎదురయ్యే ప్రమాదాలు వంటివి తెలియజేసేందుకు ఈ నగర వనాలు దోహదపడన్నాయన్నారు. అడవులంటే చెట్లు, రాళ్లు కాదని, ప్రకృతి ఎంత అందంగా ఉంటుందో చూపించేందుకే నగర వనాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. నగర వనాలు వీక్షణకు వచ్చిన వారికి ఆరోగ్యంతో పాటు విజ్ఞానం లభించనుందని తెలిపారు. నిత్యం ప్రజలు సందర్శించేలా చేసేందుకు సౌకర్యాలు కల్పిస్తారని, నగర వనంలో సైక్లింగ్ ట్రాక్, పిల్లల కోసం అడ్వెంచర్ పార్కు, ట్రెక్కింగ్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందన్నారు. మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా వీటి అభివృద్ధికి తొలి విడతగా రూ.15.4 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. నగర వనం మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఆయనతో పాటు జనసేన నాయకులు దువ్వాడ వంశీకృష్ణ చౌదరి, నందిగాం ధర్మారావు, ఈశ్వరరావు, చక్రపాణి పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ప్రసన్నరాణి

బాలికల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి- రణస్థలం

'ఆడపిల్లలను రక్షిద్దాం... ఆడపిల్లలను చదవనిద్దాం..' అనే నినాదంతో రణస్థలం కెజిబివిలో కేస్ వర్కర్ కుప్పిలి ప్రసన్న రాణి వన్‌స్టాఫ్ సెంటర్ల ద్వారా మంగళవారం అవగాహన కల్పించారు. సమాజంలో ఆడపిల్లలను చదివించడంతో పాటు, వారి స్వీయ రక్షణకు విద్యార్థులకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సురక్షిత స్పర్శ, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా, అత్యాచారాలు వంటి పలు అంశాలపై వివరించారు. బాలికలు చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ఆపద సమయంలో ఉన్న మహిళలకు ఆపన్నహస్తంగా ఒన్‌స్టాఫ్ సెంటర్లు ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.హైమవతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న శోభారాణి

పోషకాహార మాసోత్సవం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని గూనపాలెం ఐసిడిఎస్ సెక్టారు పరిధిలో మంగళవారం పోషకాహార మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిడిపిఒ శోభారాణి ఆడపిల్లల్లో రక్తహీనత రావడానికి గల కారణాలను విశ్లేషించారు. గర్భిణులు, బాలింతలు, కౌమార బాలలు సమతుల ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత నుంచి బయటపడవచ్చన్నారు. నెల రోజుల పాటు అంగన్వాడీ కేంద్రాలతో పాటు స్కూళ్లల్లో పోషకాహార మాసోత్సవాలను నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ యోగీశ్వరి, అంగన్వాడీ క్యాకర్తలు కె.కళ్యాణి, టి.రాజేశ్వరి, డి.ఇందుమతి, పి.రత్నాలక్ష్మి, ఆదిలక్ష్మి, పద్మావతి, సమీల, వి.విజయలక్ష్మి, ఎల్.మేరీ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



మెళియాపుట్టి: మండలంలోని సంతలక్ష్మీపురం మాజీ సర్పంచ్ కొండాల సత్యం భార్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మంగళ వారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు టిడిపి మండల నాయకులు ఉన్నారు.

కుమారన్న ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజాశక్తి- పలాస


పలాస : మాట్లాడుతున్న ప్రకాష్

యాభై యేళ్ల పోరాట జీవితమంతా ఆదివాసీల విముక్తికి అంకితం చేసిన కుమారన్న, ఆయన విప్లవ సహచరుడు సీతారాముల ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి సమరశీల సంఘటిత పోరాటాలు అవసరమమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర ప్రకాష్ అన్నారు. మండలంలోని పెద్దగంతారులో మంగళవారం కుమారన్న, సీతారాముల 26వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యరకమంలో జయక్కల స్మారక కమిటీ అధ్యక్షుడు గొరకల బాలకృష్ణ, పిఒడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, జిల్లా అధ్యక్షులు సవలాపురపు, సార జగన్, పోతనపల్లి మల్లేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు అరుణ, నీలకంఠం, సన్యాసిరావు, నేతింటి నీలంరాజు, కుత్తుం వినోద్, బర్ల గోపి పాల్గొన్నారు.

మందస : మండలంలోని కొండలోగాంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు, సోమేశ్వరరావు, రామారావు, బంగ్లా కుమార్ పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గ్రామాల్లో నెలకొన్న అపారశుధ్య వాతావరణాన్ని పారద్రోలి అంటు రోగాలు ప్రబలకుండా ఉండేందుకు మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. మండలంలోని మూలసవళాపురం సర్పంచ్ తర్లాడ ఈశ్వరరావు, డకరవలస సర్పంచ్ సురవరపు తిరుపతిరావుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో మంగళవారం ప్రొక్లెయినర్ల సహాయంతో డ్రెయినేజీల్లో పూడికతీత పనులు, ముళ్లపొదల తొలగించారు. రోడ్లపై, కాలువల్లో బ్లీచింగ్ పిచికారీ చేయించారు. ఎంపిడిఒ పి.వి.పి.మురళీమోహన్ కుమార్ మూలసవళాపురంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పొందూరు: గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎల్‌పిఒ గోపిబాల హెచ్చరించారు. మేజరు పంచాయతీ పొందూరు, దల్లవలస గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.లక్ష్మి, ఇఒపిఆర్‌డి సింహాచలం, టిడిపి నాయకులు చిగులపల్లి రామ్మోహన్, అనకాపల్లి శ్రీరంగనాయకులు, ఇఒ కె.మోహన్‌బాబు, కార్యదర్శి పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సరుబుజ్జిలి : పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ మురళీమోహన్

ఆమదాలవలస : పురపాలక సంఘంలోని 23 వార్డుల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు.


దుస్తులను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండలంలోని రొట్టవలస హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు దాతలు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. 35 మంది విద్యార్థులకు టిడిపి నాయకులు తాడేల వెంకట రమణ, తాడేల రాజారావు దాతల సహాకంరతో ఉపాధ్యాయులు రెండు జతల యూనిఫారాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కత్తిరి రామకృష్ణ, విశ్రాంత ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులు బొంగు సత్యనారాయణ, మూడడ్ల సత్యనారాయణ, హిందీ ఉపాధ్యాయులు తాడేల రాజారావు, రవికుమార్ పాల్గొన్నారు.

'స్వర్ణభారతి'లో తనిఖీలు

ఇచ్ఛాపురం : స్థానిక స్వర్ణ భారతి విద్యాసంస్థలో ఎంఇఒ అప్పారావు ఆధ్వర్యాన ఐదుగురు లైనింగ్ అధికారుల బృందం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల విద్యాబోధన, విద్యార్థులు సామర్థ్య అంశాలు పరిశీలించారు. రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.


చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న ఉపాధ్యాయులు

కవి సామ్రాట్ సత్యనారాయణ

ప్రజాశక్తి- కవిటి

కవి సామ్రాట్ బిరుదాంకితుడైన విశ్వనాథ సత్యనారాయణ తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ్ అవార్డు అందుకున్నారని కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెందాళం మల్లేశ్వరరావు అన్నారు. విశ్వనాథ సత్యనారాయణ జయంతిని మంగళవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరావు, కృష్ణారావు, వాసుదేవరావు, పి.శర్మ, గిరిబాబు, అరుణకుమారి, రాధిక, జ్యోతికుమారి, శ్రీరాములు నాయుడు, నాగరాజు, లచ్చయ్య, పద్మిని, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ముమ్మరంగా జంగిల్ క్లియరెన్స్

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని పలాస-పర్లాకిమిడి బిటి రోడ్డు నుంచి బాణాపురం వరకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ పనులను సర్పంచ్ పెద్దింటి చంద్రరావు మంగళవారం చేపట్టారు. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. కాలువలను శుభ్రం చేస్తూ చెత్తను తొలగించారు. బోర్‌వెల్ ప్లాట్ ఫారం వద్ద వీధుల్లో, కూడళ్లలో చెత్తా చెదారాలను తొలగించి బ్లీచింగ్ పిరికారీ చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలని వినతి

ప్రజాశక్తి- పలాస

మండలంలోని బ్రాహ్మణతర్ల వరహాలగెడ్డపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకుందని, నూతనంగా వంతెన నిర్మాణం చేపట్టాలని టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు బ్రిడ్జి నిర్మాణం చేపడతామని చెప్పారే తప్ప నిర్మాణం చేపట్టలేదన్నారు. ఈ వంతెనపై సుమారు 15 గ్రామాల ప్రజలు రాకపోకలు చేస్తున్నారని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి సానుకూలంగా స్పందించి వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో టిడిపి నాయకులు ఆళ్ళ వెంకటరావు, వడ్డి యాదగిరి, ఆర్.సుధాకర్, ఆళ్ల కృష్ణారావు, బమ్మిడి ఆనందరావు, తుంగాన సింహాచలం, బెండి రమేష్, ఎండ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

దంత సంరక్షణ ముఖ్యం

ఇచ్ఛాపురం : దంత సంరక్షణను అందరూ కాపాడుకోవాలని దంత వైద్యుడు మోహన్ వెంకటేష్ అన్నారు. స్థానిక జెసిఐ వారోత్సవాలు సందర్భంగా మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కెజిబివిలో విద్యార్థినుల దంతాలను పరీక్షించారు. అలాగే డిగ్రీ కళాశాల విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు షణ్ముఖరావు, ప్రతినిధులు ఢిల్లేషు, స్వరూప్, కుమార్ జయదేవ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాబిన్ కుమార్ పాడి, కెజిబివి ప్రిన్సిపాల్ శిరీష పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ ఫణీంద్రకుమార్

పారిశుధ్య పనులు చేపట్టాలి

కోటబొమ్మాళి: మండలంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా ఎక్కడకక్కడ మురుగు నీరు పేరుకుపోయిందని, దీని వలన వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి బావుల్లో క్లోరినేషన్, బావులు చుట్టు, పాఠశాల పరిసరాలల్లోను బ్లీచింగ్ చల్లాలని సూచించారు. వైద్యులు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు గ్రామాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈయనతో పాటు ఇఒపిఆర్‌డి రామారావు ఉన్నారు.

లడ్డూ.. అ'ధర'హో


లడ్డూతో ధర్మారావు

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని కొత్తపుట్టుగ బంగారు వీధిలోని వినాయక లడ్డు నర్తు ధర్మారావు రూ.76 వేలకు దక్కించుకున్నాడు. అదే విధంగా దూగానపుట్టుగలో జరిగిన లడ్డూ వేలంలో అదే గ్రామానికి చెందిన తోట ధర్మారావు రూ.51 వేలకు, ప్రగడపుట్టుగలోని మండపం వీధిలోని లడ్డుని బదకల ఎర్రయ్య రూ.26,100కు, రజక వీధిలోని వినాయక లడ్డు రాజమహేంద్రం దుర్యోధన రూ.15,100కు, రామయ్యపుట్టుగలోని వరసిద్ధి వినాయకాయ లడ్డుని వజ్జ హరీష్ రూ.11,111కు దక్కించుకున్నారు. జగతి పెద్దవీధి వినాయకుని లడ్డూని రఘుపాత్రుని రమేష్ రూ.12,151కు దక్కుంచుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి- పోలాకి

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వాటిల్లిన పంటల నష్టానికి పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మంత్రి నరసింహమూర్తి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండలంలోని సుసరాం, పిర్యాగ్రహారం, డి.ఎల్.పురం గ్రామాల్లో మంగళవారం పర్యటించి ముంపునకు గురైన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ఎంతో వ్యయప్రయాసాలు పడి వ్యవసాయం సాగు చేసినా... ప్రకృతి విపత్తుల వల్ల నష్టం సంభవించిందన్నారు. అనంతరం తహశీల్దార్ ఎం.సురేష్‌కుమార్‌తో మాట్లాడి రైతుల కష్టాలను వివరించారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం ద్వారా అమలవుతున్న మెనూను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి పాఠశాల ముందు పాత గదులు మూతపడ్డాయని, వాటిని కూలదోస్తే బాగుంటుందని సూచించారు. కార్యక్రమంలో నేతింటి వల్లంనాయిడు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


పాడైన పంటను పరిశీలిస్తున్న నరసింహమూర్తి

జిల్లేడు ద్రావణం పంపిణీ

ప్రజాశక్తి- కొత్తూరు

కొత్తూరులో రైతులకు ఎన్ఎఫ్ఎ ముసలయ్య, డివిజన్ ఎంటి సూర్యనారాయణలు మంగళవారం 200 లీటర్ల జిల్లేడు ద్రావణం పంపిణీ చేశారు. ఈ ద్రావణం వల్ల కలిగే ఉపయోగాలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ ద్రావణం వల్ల ప్రధాన పంటకు వచ్చే పొటాష్ లోపం నివారిస్తుందన్నారు. అలాగే మొక్కకు కావాల్సిన సూక్ష్మ పోషకాలను అందించారు. చిన్న చిన్న రసం పీల్చే పురుగులనూ నివారిస్తుందన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి చిన్నమ్మి, పెంటయ్య, ఐసిఆర్ పి.రమణమ్మ, మాధవి, భూదేవి పాల్గొన్నారు.

పలుచోట్ల అన్నదానం

కోటబొమ్మాళి: వినాయక నవరాత్రులు సందర్భంగా స్థానిక చిన్నపొందరవీధిలో ఐదు వేల మందికి అన్నదానం చేశారు. అలాగే కొత్తపేట మెయిన్ రోడ్డులో మూడు వేల మందికి అన్నదానం చేశారు.

మెళియాపుట్టి : మండలంలోని పెద్దలక్ష్మీపురం దిగువ వీధి వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు మంగళవారం అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎ.దివాకర్, సాయి, వికాస్, శివ, ఏకంబర్, నవీన్, దుర్గాప్రసాద్, మణి, విశాల్ పాల్గొన్నారు.


కోటబొమ్మాళి: అన్నదానంలో పాల్గొన్న యాత్రికులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- పలాస

మండలంలోని బ్రాహ్మణతర్ల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయుడు కొయ్యల శ్రీనివాసరావుకు ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మంగళవారం ఆయనకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.వి.రమణ, ఉపాధ్యాయులు ఈశ్వరరావు, మధుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పాతపట్నం : పార్వతీపురం మన్యం జిల్లా సమగ్ర గిరిజన సంక్షేమ అభివృద్ధి సంస్థ సీతంపేట పరిధిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉత్తమ సేవలు అందించిన ప్రధానోపాధ్యాయులు పుల్లేటి సూర్యనారాయణకు ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జయంత్‌ప్రసాద్, ఎంఇఒ శ్రీధర్, తిరుమలరావు, ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి పాల్గొన్నారు.